Sl. No. E–DTN–M–JMD–22

# TELUGU

**( Compulsory )**

| Time Allowed : Three Hours | Maximum Marks : 300 |
|---|---|

## INSTRUCTIONS

**Candidates should attempt ALL questions.**

**The number of marks carried by each question is indicated at the end of the question.**

**Answers must be written in Telugu, unless otherwise directed.**

**Prescribed word limit must be followed for Question No. 3. The précis must be attempted *only* on the special précis sheets provided separately. These précis sheets are to be securely attached to the answer-book.**

## Important Note

**Whenever a question is being attempted, all its parts/sub-parts must be attempted contiguously. This means that before moving on to the next question to be attempted, candidates must finish attempting all parts/sub-parts of the previous question attempted. This is to be strictly followed.**

**Pages left blank in the answer-book are to be clearly struck out in ink. Any answers that follow pages left blank may not be given credit.**

**1.** ఈ క్రింది విషయాలలో <u>ఒకదానిని</u> గురించి సుమారు *300* పదాలలో వ్యాసరచన చేయండి: 100

(అ) వాణిజ్యాభివృద్ధి కేంద్రంగా రూపొందుతున్న భారతదేశం

(ఆ) మన మహానగరాలలో మహిళల భద్రత: స్థితిగతులు

(ఇ) వన్యప్రాణి సంరక్షణ: నిర్వహణోపాయాలు

(ఈ) భారతదేశంలో వృత్తివిద్యా బోధన

(ఉ) చలనచిత్రాల ఊహాకల్పిత లోకం: మంచి చెడ్డలు

**2.** ఈ క్రింది ప్రస్తావికను శ్రద్ధగా చదివి, చివర ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాలను మీ సొంత మాటలలో రాయండి: 10×6=60

పాఠకులలో అధిక సంఖ్యాకులు పుస్తకాలను క్షణిక వినోదం కోసమో, మానసికోల్లాసానికో చదువుతారు. అంటే, కేవలం కాలక్షేపం కోసమన్న మాట. కాలమంటే ఒక అమూల్యమైన పెన్నిధానమని అందరికీ తెలుసు. చాలా మంది పాఠకులు ఈ అమోఘమైన సంపదను దుర్వ్యయం చేస్తుంటారు. ఆశ్చర్యమేమిటంటే, ఊరికే ఉబుసు పోకకు ఈ పుస్తక పఠనకు పూనుకొంటారు. తమకు తెలియకుండానే హాయిగా కాలం గడిచిపోతున్నదని తెలిసి ఆ చదువును కొనసాగిస్తారు. ఒక లక్ష్యసాధన కోసం కాక కాలక్షేపానికే చదువుతారు. విజ్ఞానలబ్ధి కోసం అయితే ఎంతో కొంత ప్రయోజనం దక్కేదేమో కాని, అదే వీరికి చేకూరినట్లు కనబడదు. చదివిన చదువు ప్రభావం కొంత ఉన్నప్పటికీ, అది ఉన్నట్లు వీరికి అర్థం కాదు. ఆ విధంగా అవిదితంగానే కొంత ప్రభావితుల మైనప్పుడు – ఆ ప్రభావం నిజంగానే లాభదాయకమో లేక హానికరమో చెప్పలేము. పుస్తకపఠనం వల్ల వారికేమీ దక్కలేదన్నందుకు – ఆ చదివిన దానిని గురించిన ఎరుకతో వారేమీ చెప్పలేకపోవటమే అందుకు నిదర్శనం.

(అ) అధిక సంఖ్యాకులు దేనికోసం పుస్తకాలు చదువుతారని రచయిత అంటున్నారు?

(ఆ) పాఠకులకు కాలం విలువ తెలియదని వ్యాసకర్త ఎందుకన్నారు?

(ఇ) పాఠకుని సమయం సద్వినియోగం కాలేదని చెప్పటానికి ఆధారం ఏమిటి?

(ఈ) గ్రంథపఠనం పూర్తయాక పాఠకుల నుంచి రచయిత ఆశిస్తున్నదేమిటి?

(ఉ) లక్ష్యసిద్ధి కోసం కాక అలవోకగా చదవటాన్ని రచయిత ఎందుకు నిరసించారు?

(ఊ) రచయిత ఆశిస్తున్న ఆదర్శ పాఠకుని లక్షణాలేమిటి?

**3.** ఈ క్రింది ప్రస్తావికను చదివి అర్థం చేసుకొని, ఉన్నదాని కంటె మూడో వంతు పరిమాణానికి తగ్గించి, సంక్షిప్త వ్యాసాన్ని రాయండి. సూచించిన విధంగా మూడో వంతుకు ఎక్కువ గాని, తక్కువ గాని ఉన్నట్లయితే దానికి తగినట్లుగా మార్కులు తగ్గించబడతాయి. సంక్షిప్త వ్యాసాన్ని ప్రత్యేకంగా అందించిన పత్రాలలో రాసి, వాటిని జాగ్రత్తగా మీ సమాధాన పుస్తకంతో చేర్చి దారం కట్టి జతపరచండి. 60

భూమి ఉపరితలం మీద 70 శాతం పరిమాణాన్ని ఆవరించి సులభ్యంగానూ, సువ్యాప్తంగానూ ఉన్న పదార్థం నీరు. భూగోళ జలనిక్షేపం మొత్తం 1·386 బిలియన్ల ఘన చదరపు కిలోమీటర్ల ప్రమాణంలో ఉండగా అందులో దాదాపు 97 శాతం త్రాగేందుకు వీలులేని ఉప్పునీరు. మిగిలిన 3 శాతమే మంచినీరు. అయితే ఈ మంచి నీటిలో 68·5 శాతం మంచు శిఖరాలలో, పర్వతనదాలలో, శాశ్వత హిమప్రాంతాలలో ఇమిడిపోయి మానవ వినియోగానికి దుర్లభంగా ఉన్నది. మంచినీటిలో 30 శాతం భూగర్భజల రూపంలోనూ, సుమారు 0·9 శాతం భూమి ఉపరితలాన నదులు, ప్రవాహాలు, చెఱువులు గానూ ఉన్నది. చాలావరకు మనము రోజుకు 70 ఘనచదరపు కిలోమీటర్ల వంతున నదులు, ప్రవాహ జలాలు,

చెఱువుల నుంచి లభిస్తున్న మంచినీటి పైన; రోజుకు 70 ఘనచదరపు కి.మీ.ల మెట్టమడుగు నీటిపైన ఆధారపడుతున్నాము. వేలకొద్దీ సంవత్సరాలుగా ఈ పంపిణీ కొనసాగుతున్నది. అందుకు అనుగుణంగా వినియోగమూ పెరిగిపోతున్నది. దైనందిన గృహావసరాలకు, వ్యవసాయ-పారిశ్రామిక కార్యకలాపాలకు నీటి ఆవశ్యకత కొన్ని దశాబ్దాల నుంచి మరింత మరింతగా పెరుగుతున్నది. 1940లో ప్రపంచ జనాభా 2 బిలియన్లు ఉండినప్పుడు ప్రజల సగటు వార్షిక వినియోగం 1000 ఘన చదరపు మీటర్ల కంటె తక్కువుండేది. 2000 నాటికి జనాభా 6 బిలియన్లకు వృద్ధిచెంది సగటు వార్షిక నిత్యావశ్యకత 6000 ఘ.చ.మీ.లకు పెరిగి నందు వల్ల మంచినీటి వనరులపై ఒత్తిడి జనాభా ఎక్కువగా ఉన్న చోట్లలోనూ, నీటియొద్దడి ఉన్న ప్రాంతాల్లోనూ మరింత పెరిగింది. మంచినీటిలో 70 శాతం వ్యవసాయానికి, 22 శాతం పరిశ్రమలకు, 8 శాతం గృహావసర విధులకు ఉపకరిస్తున్నది. ప్రపంచ జనాభా ఇంకా విజృంభించి మంచినీటి వినియోగం ఎక్కువయే కొద్దీ పరిశుద్ధ జలనిక్షేపాలు మరుగైపోతున్నాయి. ఇప్పటికే, ఉన్న మంచినీటి వనరులో సగానికి సగాన్ని మనము ఏటేటా వాడేస్తున్నాము. 2050 నాటికి ఈ వాడకం జనాభా పెరుగుదల వల్ల, అప్పటి అధిక ఆవశ్యకత వల్ల 74 శాతాన్ని మించేట్లుగా ఉన్నది. తిండిపోతులుగా పేరు తెచ్చుకొన్న సగటు అమెరికా పౌరుని లాగానే ప్రపంచమంతటా జనం నీటిని వాడుక చేయటం మొదలుపెడితే ఈ దుర్వ్యయం 90 శాతం దాకా పెరిగే అవకాశం ఉంది.

గమనింపవలసిన ముఖ్య విశేష మేమిటంటే – ఈ మంచినీటి వనరులు ప్రపంచమంతటా ఒకే తీరున విస్తరించి లేవు. జలసంపద విషయంలో ధనిక దేశాలని చెప్పదగిన ప్రాంతాలు, జలసంపద అంతగా లేని దేశాలు ఉన్నాయి. గ్రీన్‌లాండులో వార్షిక నీటి వనరుల వసతి సగటు లెక్కను 10767 మిలియన్ ఘ.చ.మీ.లు కాగా, కువైట్‌లో అది కేవలం 10 ఘన చదరపు మీటర్లు మాత్రమే. మన దేశంలో సగటు ప్రకారం వార్షిక నీటి వనరుల వసతి 1951లో 5177 ఘ.చ.మీ.లు

ఉండేది. ఇది 2001 నాటికి 1820 ఘ.చ.మీ. లకు పడిపోయి, జలసంపద విషయంలో మనము పేద దేశాల కోవకు చేరుకొన్నాము. ఈ వసతి 2025 నాటికి మరింత క్షీణించి, సగటున 1340 ఘన చదరపు మీటర్లకు చేరుతుందని అంచనా వేస్తున్నారు.

ప్రపంచంలోని అతిపెద్ద నదులు, వాటి ఉపనదులు చాలావరకు ఒకే దేశానికి పరిమితమై లేవు. ఉదాహరణకు గంగానది, దాని శాఖోపశాఖలు నేపాలు, భారతదేశం, బంగ్లాదేశ్‌లకు విస్తరించి ఉన్నాయి. సింధునది, దాని ఉపశాఖలు ఇండియా, పాకిస్థాన్‌లలో ప్రవహిస్తున్నాయి. డాన్యూబ్ నది జర్మనీలో పుట్టి ఆస్ట్రియా, స్లోవేకియా, హంగేరి, క్రోషియా, సెర్బియా, రుమేనియా, బల్గేరియా, మొల్డావియా, ఉక్రెయిన్‌ల గుండా ప్రవహిస్తున్నది. జాంబీజ్ నది జాంబియా, అంగోలా, నమీబియా, బోత్స్వానా, జింబాబ్వే, మొజాంబిక్‌ల ద్వారానూ; ఈజిప్టుకు ప్రాణదాత, జీవనరేఖ అయిన నైలునది సూడాన్, ఇథియోపియా, కీన్యా, ర్వాండా, బురుండి, ఉగాండా, టాంజేనియా, జెయిర్ పరీవాహక ప్రాంతాల మీదుగానూ పారుతున్నాయి. ఒకే నది అనేక దేశాల గుండా ప్రవహిస్తున్నప్పుడు భాగస్వామ్య దేశాల మధ్య ఉపయుక్త జలాల కోసం వివాదాలు తలెత్తటం జరుగుతున్నది. ఈ వివాదాలు క్రీ.పూ. 3000 నాటి నుంచి దక్షిణాసియా, మధ్య ఆసియా, మధ్య ఐరోపా, మధ్యప్రాచ్యాలన్నిటా అగుపిస్తాయి. వ్యవసాయం, పరిశ్రమలు, గృహావసరాల నిమిత్తం వాడుక ఆవశ్యకత పెరిగే కొద్దీ ఈ వివాదాలు తీవ్రస్థాయికి చేరుకొని, ఒక్కొక్కప్పుడు ఘర్షణలకు సైతం దారి తీస్తున్నాయి.

దేశాల మధ్యనే గాక దేశాంతర్భాగంలో కూడా స్థానికం గానూ, ప్రాంతీయం గానూ ప్రవహించే నదీజలాల వినియోగం సమస్య ఇప్పుడు సున్నితమైనదిగా మారింది. శాక్య జాతికి, కోటియులకు రోహిణీ నదీ జలాల వాడకాన్ని గురించి తీవ్ర కలహం సంభవించినప్పుడు గౌతమ బుద్ధుడు (క్రీ.పూ. 563–483) ఆ వివాదాన్ని ఉపశమింప జేయవలసి వచ్చింది.

**4.** ఈ క్రింది ఆంగ్ల ప్రస్తావికను తెలుగులోకి అనువదించండి: 20

I remember my father starting his day at 4 a.m. by reading the namaz before dawn. After the namaz, he used to walk down to a small coconut grove we owned, about 4 miles from our home. He would return, with about a dozen coconuts tied together thrown over his shoulder, and only then would he have his breakfast. This remained his routine even when he was in his late sixties.

I have throughout my life tried to emulate my father in my own world of science and technology. I have endeavoured to understand the fundamental truths revealed to me by my father, and feel convinced that there exists a divine power that can lift one up from confusion, misery, melancholy and failure, and guide one to one's true place. And once an individual severs his emotional and physical bondage, he is on the road to freedom, happiness and peace of mind.

**5.** ఈ క్రింది తెలుగు ప్రస్తావికను ఆంగ్లంలోనికి అనువదించండి: 20

క్రీస్తుశకానికి అతిపూర్వ కాలంలోనే వ్యాధిగ్రస్తుల కోసం చికిత్సాలయాలు రూపొందగా గ్రీసు, ఈజిప్టు, భారతదేశాలలో ఈ చికిత్సాలయాల సమగ్ర వ్యవస్థాపన దిశగా ప్రయత్నాలనేకం జరిగాయి. ప్రపంచంలోని అనేక దేశాలలో ఈనాడు అన్ని రకాల వ్యాధుల చికిత్సకు; వైద్యరంగంలో శిక్షణ-పరిశోధనలకు ఆవశ్యకమైన వసతి సౌకర్యాలతో సార్వజనిక చికిత్సాలయాలు, ప్రత్యేక వ్యాధుల చికిత్సకు ఉద్దేశింపబడిన ఎన్నో లఘు సంస్థలు; మహిళా-శిశు సంరక్షణ నిమిత్తం, వారి వైద్యావసరాల నిమిత్తం

ఏర్పాటైన ఆసుపత్రులు – ఆధునిక సౌకర్యా లన్నింటితో నడుపబడుతున్నాయి. బ్రిటను, అమెరికా దేశాలలో ఆసుపత్రుల వ్యవస్థాపనకు రాయితీలను కల్పించి, వాటి నిర్వహణాను ప్రభుత్వయంత్రాంగం స్వయంగానో, మున్సిపాలిటీల ద్వారానో చేయటం జరుగుతుంది. ఈ విధానం వల్ల వైద్య కార్యకలాపాలకు నిధుల కొరత మూలాన ఎటువంటి అవరోధమూ కలుగక – సమస్త ప్రజానీకానికీ వైద్య చికిత్స సక్రమంగా జరిగి, తక్కువ వ్యయంతో అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవచ్చు. ఒక్కొక్కప్పుడు ఇటువంటి ఏర్పాటు మూలాన సరైన పర్యవేక్షణ లోపించి, వృథా వ్యయం పెరిగి నందువల్ల నిర్జీవమూ, నిరాసక్తమూ, యాంత్రికమూ, ఆదర్శరహితమూ అయిన వ్యవస్థ ఏర్పడి వైద్యరంగం సమర్థత తగ్గిపోయే అవకాశం లేకపోలేదు.

**6.** (అ) ఈ క్రింది వాటిని మీ సొంత వాక్యాల్లో ప్రయోగించండి: 2×10=20

*(i)* అగ్గి మీద గుగ్గిలం

*(ii)* అద్దంలో నీటికు ఆశపడు

*(iii)* చతుర్ముఖ పారాయణం

*(iv)* జల్లెడలో నీళ్ళు తెచ్చినట్లు

*(v)* తల తాకట్టు పెట్టి

*(vi)* పుండు మీద కారం చల్లినట్లు

*(vii)* పెడచెవిని పెట్టడం

*(viii)* రణపెంకి

*(ix)* సన్నాయి నొక్కులు

*(x)* సుడిగాలి పర్యటన

**(ఆ)** ఈ క్రింది వాటికి సమానార్థక పదాలను వ్రాయండి: 2×5=10

*(i)* తేరు

*(ii)* కూర్మము

*(iii)* ఆకాశము

*(iv)* వెన్నెల

*(v)* ఇల్లాలు

**(ఇ)** ఈ క్రింది వాటికి వ్యతిరేకార్థ పదాలను వ్రాయండి: 2×5=10

*(i)* స్వతంత్రము

*(ii)* సుఖము

*(iii)* అనుకూలము

*(iv)* సన్మార్గము

*(v)* మంచి

★ ★ ★